# 8. स्वराज्य की नींव (एकांकी)



विष्णु प्रभाकर

**लेखक परिचय:**

| | | |
|---|---|---|
| लेखक का नाम: | | डॉ. विष्णु प्रभाकर |
| जन्म | : | सन् 1912 |
| उनकी विधा | : | कहानी, उपन्यास |
| लोक प्रियता | : | आदर्श प्रिय व्यक्ति, आदर्शान्मुख यथार्थवादी लेखक |
| रचनाएँ | : | आवारा मसीहा, धरती अब भी घूम रही है। |
| पुरस्कार | : | आवारा मसीहा रचना पर सोवियत लैंड पुरस्कार |
| सम्मान | : | पद्मभूषण |

**పాఠ్య ప్రవేశం:** సుభద్రా కుమారీ వాక్యమైన "ఖూబ్ లడీ మర్దానీ వహ్‌తో ఝాన్సీ వాలీ రాణి థీ" ఝాన్సీ లక్ష్మీబాయి వీరత్వాన్ని తెలుపుతోంది. "ఆడది ఎప్పుడూ అబలగానే ఉండదని, అవసరమైతే సబలగా కూడా మారగలదని లక్ష్మీబాయి నిరూపించింది. ఆమె దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసింది. ఈ పాఠంలో దేశంపట్ల ఆమె కర్తవ్య పరాయణత్వాన్ని రచయిత వర్ణించారు.

**పాత్రలు:** లక్ష్మీబాయి, జూహీ, ముందర్, రఘునాథరావు, తాత్యా, సేనానాయక్.

రంగస్థలంపై యుద్ధభూమి దృశ్యం కనిపిస్తోంది. యుద్ధభూమికి సమీపంలో సైనిక శిబిరాన్ని ఏర్పాటుచేశారు. అక్కడ లక్ష్మీబాయికి చెందిన ఒక గుడారం కనిపిస్తోంది. తెర తీయగానే మహారాణి లక్ష్మీబాయి ఉత్తేజిత స్థితిలో తన మిత్రురాలైన జూహితోపాటు స్టేజిపైకి వస్తోంది. ఇద్దరూ ఎరుపు రంగు దుస్తులు ధరించి, యుద్ధ సైనికుల వేషంలో ఉన్నారు.

**లక్ష్మీబాయి:** నేను చూస్తుండగానే ఇంతలో ఎంత మార్పు జరిగింది. జూహీ.. ఝాన్సీ, కలాపీ, గ్వాలియర్ ఎక్కడికి వెళ్లాయి. కానీ గమ్యం చేరువగా వచ్చి అంతలోనే దూరంగా వెళ్లిపోతోంది. స్వరాజ్యం వచ్చినట్లే కనిపిస్తోంది. కానీ మరుక్షణంలోనే హిమాలయ పర్వతాల్లాంటి అడ్డంకులు ఎదురవుతున్నాయి. భయంకరమైన సముద్రపు అలలు చెంప దెబ్బలు కొట్టినట్లుగా తాకుతున్నాయి. వాటితోనూ పోరాడతాను. జూహీ ఆ ఆకాశాన్ని చూడు, సలసల మంటలు ఎలా లేస్తున్నాయో. ఆకాశంలో పొగల మేఘాలు అలుముకున్నాయి. కానీ రావ్‌సాహెబ్ గారేమో రక్తమండల నీడలో విలాసజీవితంలో లీనమై ఉన్నారు. (ఆవేశంగా వస్తూవస్తూ అకస్మాత్తుగా మౌనంగా ఉండిపోతుంది. జూహీ ఏదో చెప్పాలని నోరు తెరవబోతుంది. ఈలోపే మహారాణి మళ్లీ మాట్లాడుతుంది). జూహీ

www.eenadupratibha.net

జూహీ నేను నా ఝాన్సీని ఇవ్వనని ప్రతిజ్ఞ చేశాను. కానీ ఝాన్సీ చేజారిపోయింది. జూహీ (అక స్మాత్తుగా తీవ్ర స్వరంతో) లేదు.. లేదు ఝాన్సీ చేజారిపోలేదు. నేను నా ఝాన్సీని ఎప్పటికీ ఇవ్వను. నేను ఒంటరిదాన్ని అయితే మాత్రం ఏమిటి? నేను ఒంటరిగానే ఝాన్సీని తీసుకునే తీరతాను.

**జూహీ:** ఎవరన్నారు మహారాణి మీరు ఒంటరి అని? మీరు భగవద్గీత చదువుతారు. అలాంటప్పుడు ఈ నిరాశ ఎందుకు?

**లక్ష్మీబాయి:** నేను నిరాశగా ఏమీలేను. నాకు తెలుసు. నేను ఝాన్సీని పొందే తీరతాను. నీకు తెలుసుకదా? ఆ రోజు బాబా గంగాదాస్ నాతో ఏమి చెప్పాడో? ఎప్పటివరకు మన సమాజంలో అస్పృశ్యత, ఉన్నవారు - లేనివారు అనే భేదాలు తొలగిపోవో, ఎప్పటివరకు విలాస ప్రియత్వం వదిలి జన సేవకులం అవ్వమో అప్పటివరకు మనకు స్వరాజ్యం రాదు, లభించదు. అది కేవలం సేవ, తపస్సు, ఆత్మార్పణతోనే వస్తుంది.

**జూహీ:** కానీ మహారాణీ, ఆయన స్వరాజ్య ప్రాప్తికంటే స్వరాజ్య స్థాపనకోసం భూమిని తయారు చేయడం, స్వరాజ్య పునాదికి రాయి అవ్వడం" అని కూడా అన్నారు. జయాపజయాలు అనేవి ఆ దేవుడి చేతిలో ఉంటాయి. కానీ పునాదిరాయి అవ్వడానికి మనల్ని ఎవరు ఆపగలుగుతారు. అది మన అధికారం.

**లక్ష్మీబాయి:** (చిరునవ్వు నవ్వి) శభాష్ నా కర్నల్. "మీ ద్వారా నాకు ఇలాంటి ఆశే ఉంది. ఎలాంటి స్వరాజ్య పునాదులు మీలాంటి స్త్రీలు చేయడానికి వెళ్తున్నారో" ఆ పునాది నిశ్చయంగా గొప్పదే. నేను బతికుండగానే ఆ రోజు వస్తుందో రాదో. ఆ విషయం గురించి నాకు బాధలేదు. మన దగ్గర తాత్యాలాంటి సేనాధిపతి ఉండి కూడా మన సైన్యంలో క్రమశిక్షణ లేదనే విషయమే నాకు అత్యంత దుఃఖాన్ని కలిగిస్తుంది. మన వద్ద గ్వాలియర్ కోట ఉంది. అయినప్పటికీ మనం ఏమీ చేయలేకపోతున్నామెందుకు... నీకు తెలుసా?

**జూహీ:** తెలుసు మహారాణీ, మనం విలాసాల్లో మునిగిపోయాం. (అప్పుడే నవ్వుతూ, ముందర్ అక్కడికి ప్రవేశిస్తుంది).

**ముందర్:** మనం విలాసాల్లో మునిగిపోయామని ఎవరన్నారు? విలాసాల్లో మునిగింది రావ్ సాహెబ్. బాందా నవాబు సేనాధిపతి తాత్యా.

**జూహీ:** (ఒక్కసారిగా) కాదు ముందర్.. సేనాధిపతి కాదు.

**ముందర్:** (నవ్వుతుంది) ఓహ్. అర్థమైంది. నీవు ఆయనవైపే ఉంటావు. ఆయన్నే సమర్థిస్తావు.

**జూహీ:** (దృఢ స్వరంతో) నేనేమీ ఆయనవైపు (పక్షం) ఉండను. ఏది యదార్థమో దాన్నే సమర్థిస్తా. దాన్ని దాచను. ఆయన (తాత్యా) సర్దార్ రావ్‌సాహెబ్‌ను తన సర్వస్వంగా భావిస్తారు. దేశంకోసం నేను సర్దార్‌ను (తాత్యాను) కూడా వ్యతిరేకిస్తాను. వ్యతిరేకించాను కూడా.

**ముందర్:** (పకపకా నవ్వి) జూహీ నీకు కోపం వచ్చిందా? నా ఉద్దేశం అది కాదు. నేను కేవలం ఏమంటున్నానంటే నీవు నీ స్వామిగా అతడ్ని (తాత్యాని) అంగీకరించావు. మరి అతడ్ని ఎందుకు ఆపలేకపోతున్నావ్?

**లక్ష్మీబాయి:** ముందర్ అతడ్ని జూహీ ఆపింది. నాకు తెలుసు. రావ్‌సాహెబ్ చెప్పినట్లు తనను నాట్యం చేయమని తాత్యా చెబితే జూహీ దాన్ని తిరస్కరించింది. ధిక్కరించింది.

**జూహీ:** అవును మహారాణి, నేను స్వరాజ్యం కోసం నాట్యం చేస్తా. దాదాపు నాట్యంచేస్తూనే ఉన్నా.. కానీ విలాసంలో మునిగి తేలడానికి నా కళను ఎవరి మెడకో ఉరితాడు కానీయను. నాకు అలా చేయమని చెప్పినవారికి ఎదురుదెబ్బ కొట్టగలను.

**లక్ష్మీబాయి:** (దీర్ఘ నిట్టూర్పు వదిలి) ఎదురు దెబ్బకొట్టలేవు జూహీ. ఆ నొప్పి మనల్ని గుచ్చుకునేలా చేస్తోంది. ఒకవేళ మనం ఎదురుదెబ్బకొట్టి వాళ్ల మదాన్ని అణచినట్లయితే ఇంకా మాటలేమున్నాయి?

**జూహీ:** బాయిా సాహెబ్ (లక్ష్మీబాయి), నాకు వేరేవాళ్ల మాటల గురించి తెలీదు. నాకు ఆజ్ఞ ఇవ్వండి. నేను పిడికిలితో గుద్దడానికి సిద్ధంగా ఉన్నాను.

**ముందర్:** నేను కూడా సిద్ధంగా ఉన్నాను బాయిా సాహెబ్. పద మనమంతా కలిసి ఆయన నిద్రకు భంగం కలిగిద్దాం.

**లక్ష్మీబాయి:** వద్దు.. ముందర్ వద్దు. మనము ఆయన నిద్రకు భంగం కలిగించవద్దు. ఇప్పుడు శత్రువు పిడికిలి గుద్దు ఆయన్ని మేల్కొనేలా చేస్తుంది.

**జూహీ:** శత్రువు దెబ్బా..! మీరేమంటున్నా..?

**లక్ష్మీబాయి:** అవును జూహీ. స్నేహితుడి దెబ్బ అవిశ్వాసమనే గోతిని ఇంకా వెడల్పు చేస్తుంది. మేము ఏ దృష్టితో చూస్తామో నీకు తెలియదా? ఇలాంటి స్థితిలో నేను చెప్పడం మూలంగా అనుమానపు మబ్బులు ఇంకా పెరగవా?

**ముందర్:** బాయిా సాహెబ్ సరిగ్గా చెప్తున్నారు. అనుమానాలు అవిశ్వాసాన్ని పుట్టిస్తాయి. ఆ అవిశ్వాసం ద్వారా పుట్టిన నిరాశని దూరం చేయడానికి గజ్జెల ఝుంకారం ఇంకా ఎక్కువ చేయాల్సి ఉంటుంది. శ్రీఖండ్, లడ్డూల కోసం ప్రాణం ఇచ్చే బ్రాహ్మణుల ఆశీర్వాదస్వరం ఎక్కువ అవుతుంది? (అకస్మాత్తుగా ఎక్కడో దూరాన ఫిరంగి శబ్దం వినిపిస్తుంది? )

**లక్ష్మీబాయి:** జూహీ ఒకవేళ నీవు తాత్యాని చూసినా, అన్వేషించినా వెంటనే ఇక్కడికి రమ్మని చెప్పు.

**జూహీ:** ఎందుకు వెతకను? మీ ఆజ్ఞ అయితే అతడ్ని పాతాళంలో ఉన్నా లాక్కుని వస్తాను (వెళ్లడానికి సిద్ధపడుతుంది. అప్పుడే రఘునాథరావు వేగంగా లోపలికి వస్తాడు).

**రఘునాథరావు:** మహారాణీ, మీరు విన్నారా?

**లక్ష్మీబాయి:** ఏమిటది. రఘునాథ్.

**రఘునాథ్**: మహారాణి, జనరల్ రోజ్ సైన్యం మురార్‌లో పీష్వా సైన్యాన్ని ఓడించింది.

**జూహీ:** (వణికిపోతూ) పీష్వా సేన ఓడిపోయిందా?

**లక్ష్మీబాయి:** పీష్వా సేన ఓడిపోయిందా. మంచి పనే జరిగింది. ఇప్పుడు పీష్వా కళ్లు తెరుచుకుంటాయి. రఘునాథ్ మీ సైన్యాన్ని సిద్ధంగా ఉండమని ఆజ్ఞాపించు. రోజ్ గ్వాలియర్ కోటను స్వాధీనం చేసుకోలేడు.

**రఘునాథ్:** నాకు తెలుసు. అతడు ఎప్పటికీ తీసుకోలేడు. నేను ఇప్పుడే సైన్యాన్ని నడిపించడం కోసం సిద్ధమవుతాను. కేవలం మీకు సూచన ఇవ్వడానికి వచ్చాను (వెళ్లిపోతాడు)

**లక్ష్మీబాయి:** జూహీ, నీవు కూడా వెళ్లు. (ఒకసారి బయటకు చూసి) ఆగు. బహుశా సేనాధిపతి తాత్యా ఇటే వస్తున్నాడు.

**జూహీ:** (బైటకు చూసి) అవును. ఆయన సర్దార్ తాత్యానే.. (సర్దార్ తాత్యా ప్రవేశిస్తాడు)

**లక్ష్మీబాయి:** చెప్పండి. సర్దార్ తాత్యా. ఈ రోజు మీరు ఇలా దారితప్పి వచ్చినట్లున్నారే?

**తాత్యా:** మహారాణి. నేను ఎవరికైనా సర్దార్‌ను కావచ్చు కానీ మీకు మాత్రం సేవకుణ్ణే.

**లక్ష్మీబాయి:** (వ్యంగ్యంగా) ఇంత గొప్ప సేనాధిపతి ఒక స్త్రీ ముందు తలవంచుకోవడానికి సిగ్గుగా లేదూ? సరే, ఆ విషయం వదిలేయి. అది నీ వినయం అనుకుంటా. కానీ, ఆ ఫిరంగుల శబ్దం ఎందుకు. ఎక్కడ నుంచి వినిపిస్తుంది? ఏమి ఉత్సవం జరుగుతుంది? బహుశా భట్రాజులకు స్థల పంపకం ఇంకా అవ్వలేదా?

**తాత్యా:** మహారాణి.. మీకు మమ్మల్ని సిగ్గుపడేలా చేసే అధికారం ఉంది. మేము దానికి యోగ్యులమే. కానీ ఏదైతే జరుగుతుందో అది మీకు కూడా తెలుసు.

**లక్ష్మీబాయి:** బహుశా బ్రాహ్మణులు భోజనం సందర్భంగా ఈ ఫిరంగులు పేల్చుతున్నట్లున్నారు. శ్రీఖండం, లడ్డూల కోసం నెయ్యి, పంచదార తక్కువేమీ కాలేదు కదా!

**జూహీ:** మహారాణీ. ఈసారికి ఇతడ్ని క్షమించండి.

**తాత్యా:** (విసిగిపోయి) మహారాణీ.. మీరు ఈ విధంగా ఎప్పటివరకు నన్ను విమర్శిస్తుంటారు?

**లక్ష్మీబాయి:** అయితే నేను కూడా సిద్ధమే తాత్యా. నీ మీద నాకు ఎన్నో ఆశలున్నాయి. కానీ నీవు ఉండి కూడా ఇలా జరుగుతోంది?

**జూహీ:** మహారాణీ, ఈయన స్వామి భక్తుడు.

**లక్ష్మీబాయి:** కానీ ఈరోజు మనకు కావాల్సింది దేశభక్తులు, జాగ్రత్త. సరే ఇప్పటికీ నష్టపోయింది ఏమీలేదు. ఇప్పుడు కూడా మనం ఏదైనా చేయవచ్చు

**తాత్యా:** అందుకే కదా. నేను వచ్చింది మహారాణీ! మీరేది చెబితే నేను అదే చేస్తా. మీరు ఏ ప్రణాళికలు సిద్ధంచేస్తే నేనే వాటినే అనుసరిస్తా.

www.eenaduprathibha.net

**లక్ష్మీబాయి:** సరే, వెళ్లు.. కత్తులను సవరించుకో, గజ్జెల సవ్వడుల స్థానంలో ఫిరంగుల గర్జనను వినిపించాలి. అభిమానం, అనురాగాలను మరచిపో. మనం స్వరాజ్యాన్ని పొందాలని గుర్తుంచుకో. మనం యుద్ధభూమిలో చావుతో పోరాడాలి.

**తాత్యా:** మీకు జయం మహారాణీ! నేను యుద్ధం కోసం సిద్ధమయ్యే వచ్చాను.

**లక్ష్మీబాయి:** తెలుసు, కానీ సేనాధిపతి! ఈసారి ఈ విషయాన్ని గుర్తు పెట్టుకో. ఒకవేళ దురదృష్టం వెంటాడి విజయం లభించకపోతే నీవు సైన్యం, సామగ్రి.. రెండింటినీ శత్రువుల బారి నుంచి తీసుకుని వెళ్లిపోవాలి.

**తాత్యా:** అలాగే మహారాణి.

**లక్ష్మీబాయి:** తాత్యా! ఇది నా జీవిత అంతిమ యుద్ధమని నా మనసు చెబుతోంది. విజయమో, అపజయమో నాకు ఏ విషయానికీ దిగుల్లేదు. మన వీరత్వానికి కళంకం రాకూడదనే నా దిగులు, ఆలోచన.

**తాత్యా:** మహారాణీ.. 'వీరత్వం' మిమ్మల్ని పొంది ధన్యమైంది. మీరుండగా కళంకం మన నీడను కూడా తాకలేదు. ఆజ్ఞాపించండి. నమస్కారం.

**లక్ష్మీబాయి:** నమస్కారం తాత్యా. నేను నేరుగా యుద్ధ భూమికే వెళ్తున్నాను. ఆలస్యం చేయవద్దు (తాత్యా వెళ్లిపోతాడు).

**ముందర్:** మహారాణీ.. నేను చివరిదాకా మీవెంటే ఉంటాను.

**జూహీ:** మరి నేను ఫిరంగిశాలను పర్యవేక్షిస్తాను.

**లక్ష్మీబాయి:** మనమందరం కలిసి స్వరాజ్యమన్నా సాధిద్దాం. లేదా స్వరాజ్య స్థాపనకు పునాది రాళ్లయినా అవుదాం.

(తెరపడుతుంది, నాటకం సమాప్తమవుతుంది)

www.eenadupratibha.net

**शब्दार्थ**

| | |
|---|---|
| मर्दानी | = साहसी, brave, సాహసవంతురాలు |
| प्रकट करना | = व्यक्त करना, प्रकट करना, to announce, ప్రకటించుట |
| सिद्ध करना | = तैयार करना, to prepare, సిద్ధం చేయుట |
| स्वतंत्रता | = आजादी, freedom, స్వాతంత్ర్యం |
| नींव | = मूलाधार, foundation, పునాది |
| तंबू | = खेमा, tent, డేరా, గుడారం |
| मंजिल | = लक्ष्य, destination, లక్ష్యం, గమ్యం |
| अड़ना | = टिकाना, to insist, అడ్డగించుట |
| पार करना | = पारा करना, to across, దాటుట |
| थपडे | = धक्का, ठोकर, stroke, దెబ్బ |
| जूझना | = लडना, लडते हुए मर जाना, die during the war, యుద్ధం, యుద్ధం చేస్తూ చనిపోవుట |
| नाविक | = मल्लाह, खेवट, boat man, పడవ నడిపేవాడు |
| आराम | = विश्राम, rest, విశ్రాంతి, విరామం |
| म रागुल | = कार्यरत, concentration, పనిలో నిమగ్నమగుట |
| प्रतिज्ञा | = रापाय, Oath, ప్రతిజ్ఞ |
| अकेली | = तनहा, alone, ఒంటరి |
| छुआछूत | = अस्पृस्यता, untouchability, అస్పృశ్యత |
| ऊँच-नीच | = अमीर-गरीब, छोटा-बडा, rich and poor, low and high feelings ఉన్నవారు- లేనివారు, చిన్న-పెద్ద |
| विलास | = सुखोप भोग, luxury, విలాసం |
| बलिदान | = कुरबान, self sacrifice, ఆత్మార్పణ |
| रत्यापना | = रत्यापित करना, to establish, స్థాపించుట |
| सफलता | = कामयाबी, victory, విజయం |
| अधिकार | = हक, right, హక్కు |
| किला | = दुर्ग, fort, కోట |
| तथ्य | = सत्य, reality, యదార్థం |

www.eenadupratibha.net

| | |
|---|---|
| स्वामी | = मालिक, owner, యజమాని |
| ठुकराना | = इनकार करना, refuse, తిరస్కరించుట |
| नाराज | = गुस्सा, angry, కోపం |
| मतलब | = अर्थ, meaning, అర్థం |
| दुत्कार | = तिरस्कार, reprove, తిరస్కారం |
| ठोकर | = धक्का, stroke, ఎదురుదెబ్బ |
| दर्द | = पीडा, pain, బాధ |
| कचोट | = चुभना, to tease, గుచ్చుకోవడం |
| आज्ञा | = हुकुम, order, ఆజ్ఞ |
| नींद | = निद्रा, sleep, నిద్ర |
| नींद हराम | = चिंता आदि के कारण नीद न आना, troubles, దిగులు, దుఃఖం కారణంగా నిద్ర రాకపోవడం |
| दुश्मन | = शत्रु, enemy, శత్రువు |
| खाई | = खंदक, ditch, కందకం |
| रांध्या | = संदेह, doubt, అనుమానం |
| पायल | = नूपर, an ornament for ankles, గజ్జెలు |
| झंकार | = पायल की ध्वनि, tinkling, గజ్జల సవ్వడి |
| झनक उठना | = झनझनाहट, to tinkle, ఘల్లుఘల్లుమని శబ్దం చేయడం |
| खोज | = ढूँढ, to search, వెతకడం |
| कूच | = खानगी, marching, రవాణా కావడం |
| सूचना | = सुझाव, suggestion, సూచన |
| सेवक | = दास, servent, సేవకుడు |
| नारी | = स्त्री, women, స్త్రీ |
| लज्ञा | = शरम, shy, సిగ్గు |
| चाटुकार | = चापलुसी करने वाला, flattery, ముఖస్తుతి చేసేవాడు |
| जागीर | = राजा की ओर से पुरस्कार में दिया गया, the gift land that was given by kings estate, రాజు నుంచి బహుమతిగా వచ్చిన భూమి |

www.eenadupratibha.net

| | | | |
|---|---|---|---|
| शक्कर | = चीनी, | sugar, | పంచదార |
| घी | = घृत, | ghee, | నెయ్యి |
| माफ़ | = क्षमा, | pardoned, | క్షమించుట |
| योजना | = प्रणाली, | plan, | ప్రణాళిక |
| तलवार | = कृपाण, | sword, | కత్తి |
| नूपुर | = घुँघुरु, | an ornament for ankles, | గజ్జెలు |
| मौत | = मृत्यु, | death, | మరణం |
| याद | = स्मरण, | remembrance, | గుర్తు |
| युद्ध | = रण, | war, | యుద్ధం |
| जीत | = विजय, | victory, | విజయం, గెలుపు |
| कलंक | = निंदा, | blame, | నింద, కళంకం, మచ్చ |

www.eenadupratibha.net

Prepared by:
**B. Rama Mohan**
M.A., M.Phil., (Phd), in Hindi